ఈనాడు ఎన్ఆర్ఐ

# డాలస్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం



ఇంటర్నెట్‌డెస్క్: అమెరికాలోని డాలస్‌లో భారత గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నార్త్ టెక్సాస్‌లోని మహాత్మ గాంధీ మెమోరియల్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రంలో ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులకు ఎంజీఎమ్ఎన్టీ సెక్రటరీ రావ్ కాల్వల స్వాగతం పలికారు. గాంధీ మెమోరియల్‌ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. జనవరి 30న జరగనున్న గాంధీ వర్ధంతి కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని కోరారు. అనంతరం ఎంజీఎంఎన్టీ బోర్డు ఆఫ్ డైరెక్టర్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా ఛైర్మన్ ప్రసాద్ తోటకూర త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడారు. భారత దేశ గొప్పతనం, గణతంత్ర దినోత్సవం గురించి వివరించారు.



కార్యక్రమంలో తియాబ్ కుంద్వాలా, షబ్‌నమ్ మోద్గిల్, జాక్ గోద్‌వాణీ, కుంటేశ్ చోక్షీ, జాన్ హమ్మోండ్ కమల్ కౌశల్, సూరి త్యాగరాజన్, బెనజిర్ ఆర్ఫీ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.